క్లుప్తంగా

రఘుకు అభినందనలు



ములుగు: సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్‌గా అర్షం రఘు నూతనంగా నియమితులయ్యాడు. దీంతో అర్షం రఘును వెంకటాపురం (ఎం) మండల ఉపాధ్యాయులు జనగాం బాబురావు, ఎండీ ఫిరోజ్, అబెండ్కర్, సత్యం , కర్ణాకర్, సాంబయ్య, జీసీడీఓ రమాదేవి, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ యాసం విక్రం యాదవ్, సీఆర్‌పీ కుమార్ పాడ్య, భరత్ అభినందించారు.

పరామర్శ



ఎస్ఎస్ తాడ్వాయి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్యను తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఈడిగ ఆంజనేయ గౌడ్, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ కలిసి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీలో కీలకంగా వ్యవహరించి పార్టీకి ఎల్లపుడు అందుబాటులో ఉండే రమణయ్య రోడ్డు ప్రమాదానికి గురికావడం దురదృష్టకరమన్నారు. ఆయన త్వరగా కొలుకోని కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ఎంపీటీసీల ఫోరం విజయరాంనాయక్, ములుగు మండల అధ్యక్షుడు ప్రవీణ్, మండల యువజన విభాగం అధ్యక్షుడు సాగర్, నాయకులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



చిట్యాల: ఆరుగాలం కష్టపడి పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాత మార్కెట్ ఆవరణంలో మార్క్‌ఫైడ్ ద్వారా ఏఫ్‌పీసీ (ఫార్మర్ ప్రోడ్యుసర్ కంపినీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజోన్న కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, డీపీఎం రవి, ఎపీఎం మంజుల, ఏఈఓ సన్నీ, సీసీలు రమాణదేవి, సాంబశివుడు, లలిత, పద్మ స్థానిక సర్పంచ్ పూర్ణచందర్‌రావు, ఎంపీటీసీలు కట్కూరి పద్మ నరేందర్, దబ్బెట అనిల్, మండల నాయకులు దావు వీరారెడ్డి, పెరుమాండ్ల రవీందర్‌గౌడ్, చాడ అనంద్‌రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కోక్కుల ఉమ, కోశాధికారి నవత, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది రాజు, హమాలీ సంఘం నాయకులు ఆరెపల్లి సమ్మయ్య, కుమార్, సదయ్య, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



మొగుళ్లపల్లి: విత్తన, ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీధర్, మండల వ్యవసాయాధికారి సురేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన విత్తన, ఎరువుల, పురుగు మందుల విక్రయదారులకు, డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానికి రశీదు ఇవ్వాలని సూచించారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు, ఎరువులు గాని పురుగుల మందులు అమ్మినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.నర్సింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ టి.బాపు రావు, అన్ని గ్రామాల డీలర్లు, ఏఈఓలు నాగరాజు, జ్యోత్స్న, ప్రవళిక, యోగిత పాల్గొన్నారు.

కేన్సర్ నివారణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న కలెక్టర్ కృష్ణ ఆదిత్య



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



డెలివరీ టేబుల్‌ను అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

ఏటూరునాగారం: కేన్సర్ నివారణకు కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రతిమ ఫౌండేషన్ ద్వారా మూడు రోజుల పాటు జరుగుతున్న ఉచిత క్యాన్సర్ పరీక్షలు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీఓ అంకిత్, జెడ్పీ చైర్మన్ జగదీష్, ఎమ్మెల్యే సీతక్క, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏఎస్పీ సంకీర్త్ అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిలో సోమవారం ప్రతిమ ఫౌండేషన్, ప్రతిమ కేన్సర్ ఇనిస్ట్యూషన్ వారి సహకారంతో మూడు రోజుల పాటు కేన్సర్, ఇతర వ్యాధుల ఉచిత స్క్రీనింగ్ మెగా వైద్య శిబిరాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేన్సర్‌ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించుకొని తగిన చికిత్స చేయించుకోవాలని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన ఇక్కడ వైద్యం, విద్య పెంపొందించుకోవాలిస్న ఆవశ్యకత ఉందన్నారు. అందులో భాగంగానే గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంతంలో ప్రతిమ ఆస్పత్రి వైద్య బృందంచే కేన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. 45 సంవత్సరాలు పైబడిన స్త్రీలు ప్రాథమిక స్థాయిలో కేన్సర్ నిర్ధారణ అయినట్లయితే వారికి ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రతిమ హాస్పిటల్ సంసిద్ధంగా ఉందన్నారు. మహిళలు, పురుషులు గొంతు, ఊపిరితిత్తులు కేన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా వ్యవసాయ సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, ఎంపీపీ విజయ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ వలియాబీ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, జెడ్పీ సీఈవో ప్రసూన రాణీ, డీపీఓ వెంకయ్య, సర్పంచ్ రామ్మూర్తి, సామాజిక వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మణ్, ప్రతిమ ఆస్పత్రి వైద్య బృందం డాక్టర్ ప్రతీక్, డాక్టర్ అవినాష్, డాక్టర్ సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆస్పత్రికి టేబుల్ అందజేత

మండలం పరిధిలోని చిన్నబోయినపల్లి వాస్తవ్యులు దివంగత తుమ్మ కోమల, సాయిరెడ్డి జ్ఞాపకార్థం ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి డెలివరీ టేబుల్‌ను వారి కుమారుడు డాక్టర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి సోమవారం అందజేశారు. కలెక్టర్ కృష్ణ ఆదిత్య, జెడ్పీ చైర్మన్ జగదీష్, ఐటీడీఏ పీఓ అంకిత్, ఎమ్మెల్యే సీతక్క, ప్రతిమ ఆస్పత్రి చైర్మన్ ప్రతీక్ సమక్షంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ సురేష్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ టేబుల్‌ను ఇస్తున్నామన్నారు. పేద ప్రజల కోసం తనవంతు సాయం చేస్తుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్ పాల్గొన్నారు.

పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములు హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి పర్శిక బాలకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచి సామాన్యులపై పెను భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జూన్ 4న కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జన సభను విజయవంతం చేయాని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజా ఘర్జన సభ పోస్టర్లు ఆవిష్కరించారు. గోగుల మూడి హరికృష్ణ, కాశేశ్వరపు శ్రీకాంత్, అందుర్తి సతీష్, జివల్ మల్లయ్య, గడ్డం రామకృష్ణ, లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఆంజనేయగౌడ్‌కు ఘనస్వాగతం



ఆంజనేయగౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

ములుగు: ఏటూరునాగారంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడల ప్రారంభోత్సవానికి హాజరయిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ చైర్మన్ డాక్టర్ ఆంనేయగౌడ్‌కు ములుగు మండలంలోని గట్టమ్మ ఆలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతం పలికారు. శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయరాంనాయక్, బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోగిల మహేశ్, యువజన విభాగం మండల అధ్యక్షుడు బైకాని సాగర్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ యూనిస్, జాకారం సర్పంచ్ దాసరి రమేశ్, మాదం సాగర్, రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొప్పుసూరులో వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి



ఇంటి వద్ద రోగిని పరీక్షిస్తున్న వైద్యాధికారి

వాజేడు: మండల పరిధిలోని కొప్పుసూరు గ్రామంలో మండల వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. 32 మంది రోగులను పరీక్షించి మందులను అందించారు. జ్వరాలపై ఇంటింటా సర్వే నిర్వహించి వివరాలను నమోదు చేసుకున్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఎండలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ భారిన పడే అవకాశం ఉందని ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తునికాకు సేకరణకు వెళ్లి వచ్చిన కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. సూర్య ప్రకాష్, కోటి రెడ్డి, ఏఎస్ఎమ్ చాయాదేవి ఉన్నారు.

చేయూత



సాయం అందజేస్తున్న బ్లడ్ దోనర్స్ సభ్యులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డులో నివాసం ఉంటున్న చల్లా మల్లేశ్వరికి బ్లడ్ డోనర్స్ సభ్యులు దాతల సాయంతో రూ.10వేల నగదు, 75 కిలోల బియ్యాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బ్లడ్‌డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వహీద్ మాట్లాడుతూ.. మల్లేశ్వరికి ఎవరు లేకపోవడంతో వివాహం కుదిరిందని తమకు సమాచారం అందడంతో దాతలద్వారా విరాళాలు సేకరించి ఆమెకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్, సతీష్, సంతోష్, నరేష్, బండారి లక్కి, నారా ప్రశాంత్, నవీన్, తడక సుమన్, బచ్చు సతీష్, నూతి గణేష్, సాంబశివ, తివిక్రమ్, కొయ్యల సతీష్, గాయస్, కయ్యూమ్, దేవేందర్ పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న క్రీడలు



కబడ్డీ ఆడుతున్న బాలికల తాడ్వాయి జట్టు



కబడ్డీ ఆడుతున్న ఏటూరునాగారం బాలుర జట్టు



వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

ఏటూరునాగారం: జిల్లా స్థాయి సీఎం కప్ 2023 క్రీడలు ఏటూరునాగారం క్రీడా మైదానంలో జోరుగా సాగుతున్నాయి. వేసవి కాలం కావడంతో ఎండ వేడితో క్రీడాకారులకు ఇబ్బంది అవుతుందని అధికారులు ఉదయం, రాత్రి వేళలలో క్రీడలను నిర్వహించారు. ఫ్లెడ్‌లైట్స్ వెలుతురులో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. సోమవారం రాత్రి క్రీడలను డీపీఓ వెంకయ్య, స్థానిక అధికారులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు సుధాకర్, కనకయ్య, ఆదినారాయణ, భాస్కర్, మల్లయ్య, శ్యామలత, రమేష్, సమ్మయ్య, వేణు, జగదీష్, లక్ష్మీనారాయణ, సతీష్, విజయ, కవిత, రాజ్యలక్ష్మి, సరిత, స్వరూప పాల్గొన్నారు.

నియామకం

ములుగు: జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు పట్టణ అధ్యక్షుడిగా కురాకుల బాలకృష్ణను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య తెలిపారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు అజ్మీర దేవ్‌సింగ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌నాయక్, ఉపాధ్యక్షుడు కుంట ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, లీడర్స్ ఆర్గనూజేషన్ ఫౌండర్, కేశెట్టి సందీప్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలని పేర్కొన్నారు.

వైన్‌షాపులపై దాడి చేసిన వారిపై కేసు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ రంజిత్‌రావు

మల్హర్: వైన్ షాపులపై దాడులు చేసిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కాటారం సీఐ రంజిత్‌రావు తెలిపారు. సోమవారం కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలను వెల్లడించారు. సుమన్, ఏడుకొండలు, శ్రీహరి, దామోదరు అనే వ్యక్తులు ఆదివారం రాత్రి కాటారం మండలంలోని గంగారం ఎక్స్ రోడ్ సమీమంలోని ఓ వైన్స్ వద్దకు వెళ్లి 12 బీర్లు తీసుకున్నారు. వైన్స్ సిబ్బంది వారిని డబ్బులు అడగడంతో బీర్ బాటిల్స్ దాడులు చేసి, ఫర్నిచర్ ధ్వంసం చేసినట్లు తెలిపారు. అలాగే సదరు వ్యక్తులు మల్హర్ మండలంలోని కొయ్యూరు వైన్స్ వద్దకు వచ్చి మరో 12 బీర్లు తీసుకున్నారు. వైన్స్ సిబ్బంది డబ్బులు అడగడంతో సీల్ బీర్ బాటిల్స్‌తో దాడులు చేయగా ధనుజంయ్ అనే వ్యక్తికి బీర్ సీసా చాతికి గుచ్చుకోని తీవ్ర గాయాలపాలయ్యానట్లు తెలిపారు. ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తూ తిరుగుతున్నటువంటి సుమన్, ఏడుకొండలు, శ్రీహరి, దామోదర్‌లపై కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు వెల్లడించారు. సీఐ వెంట కొయ్యూరు ఎస్సై నరేష్, కాటారం ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

నర్సరీ పరిశీలన



నర్సరీని పరిశీలిస్తున్న హరీశ్

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో చేపడుతున్న ఉపాధిహామీ పనులు, నర్సరీని ఏపీఓ గిరి హరీశ్‌సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరంలో రోజు కూలీ రూ.257 ఉండగా ప్రస్తుతం రూ.272కు పెంచడం జరిగిందన్నారు. నిర్ణయించిన కోలతల ప్రకారం పని చేస్తేనే రూ.272 ఖాతాలో పడుతుందని ఆయన పేర్కొన్నారు. కూలీలు జబ్‌కార్డుకు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని తెలిపారు. నర్సరీలోని మొక్కలకు ప్రతి రోజు ఉదయం , సాయంత్రం వాటరింగ్ చేయాలని, ఎత్తుగా ఉన్న మొక్కల్ని షిఫ్టింగ్, గ్రేడింగ్ చేయాలని వాచర్‌కు సూచించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న సీతక్క, రమేష్

మంగపేట: ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండల కేంద్రలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం తహసీల్దార్ ఎంపెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకం ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 135 మందికి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సీతక్క, మంగపేట, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ తోట రమేష్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ఆడపిల్లలకు 18 ఏళ్లు దాటిన తరువాతనే వివాహం జరిపించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్ రావు, ఆర్ఐ కుమారస్వామి, ఎమ్మార్వై ఏసుపాదం, జూనియర్ అసిస్టెంట్ నందకిశోర్ పాల్గొన్నారు.

బలం, బలగం చూపించుకోవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు: నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితుడయిన పైడాకుల అశోక్ ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి బలం, బలగాన్ని చూపించుకోవాని ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా సమన్వయ కమిటీ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తలు, సమన్వయ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో సీతక్క మాట్లాడారు. పైడాకుల అశోక్ తండ్రి కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుచేశారు. అశోక్ చిన్నప్పటి నుంచి ఎన్ఎస్‌యూఐ కార్యకర్తగా ఒక్కో మెట్టు ఎదుగుతూ వచ్చారని అన్నారు. అందరికి అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తారని భావిస్తున్నానని సీతక్క అన్నారు.

రైతులను ఆదుకోవాలి

అకాల వర్షాలు, ఈదురు గాలులతో పంట నష్టపోయిన రైతులు, ఇళ్ల కప్పులు లేచి రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ రైతుల తరుపున పోరాటాలను ఉధృతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పూజారి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, బొల్లు దేవేందర్, చిటమట రఘు, ఎండీ అఫ్సర్, మైల జయరాంరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆకుతోట చంద్రమౌళి, రసపుత్ సీతారాంనాయక్, బండి శ్రీనివాస్, అనుభంద సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మినీ స్టేడియంగా మార్చాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న క్రీడాకారులు

ఏటూరునాగారం: జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానాన్ని మినీ స్టేడియం చేయాలని స్థానిక క్రీడాకారులు అలువాల శ్రీనివాస్, గణేష్, కయ్యూమ్, గాయస్, సతీష్, దేవేందర్, సద్దాం, లక్కిలు కలెక్టర్ కృష్ణ ఆదిత్య, జెడ్పీచైర్మన్ జగదీష్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం క్రీడాకారులు మాట్లాడుతూ.. గ్రౌండ్ చాలా పెద్దగా ఉందని, సౌకర్యాలు లేక క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మినీ స్టేడియం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, సీనియర్ క్రీడాకారుడు అఫ్జల్, యువకులు అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఏటూరునాగారం: ఏటూరునారం చెక్ పోస్టు నుంచి సామాజిక ఆస్పత్రి నుంచి జెడ్పీహైస్కూల్ వరకు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ జగదీష్ మండల కేంద్రానికి రావడంతో నాయకులు, కార్యకర్తలు వెళ్లి ఆయనతో మాట్లాడారు. మండలంలో నెలకొన్న సమస్యలను పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొని పరిష్కరించే విధంగా చూస్తామని జెడ్పీ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, గ్రంథాలయ చైర్మన్ గోవింద్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, సర్పంచ్ రామ్మూర్తి, నాయకులు మల్లారెడ్డి, భోజారావు, చంద్రబాబు, సలీం, నాగరాజు, రమేష్, శ్రీను, సప్పిడి రాంనర్సయ్య, కొండాయి చిన్ని, అల్లి శ్రీను, కిరణ్, ఖాజా, శ్రీను, శంకర్, సర్దార్ పాల్గొన్నారు.

అధికారులపై చర్య తీసుకోవాలి



రహదారిపై ధర్నా చేస్తున్న ప్రజలు

ఏటూరునాగారం: చిన్నబోయినపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను అడ్డుకున్న అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని చిన్నబోయినపల్లి, గోగుపల్లి, షాపెల్లి, పెద్ద వెంకటాపురం తదితర గ్రామాల రైతులు, ప్రజలు 163 జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. సోమవారం చిన్నబోయినపల్లి వద్ద ధర్నా చేపట్టగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, రైతు సంఘం నాయకుడు వడ్కాపురం సారయ్య, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి మద్దతు తెలిపి ఫారెస్టు అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని చిన్నబోయినపల్లిలో సబ్ స్టేషన్ నిర్మిస్తుంటే ఈ పనులను అధికారులు అడ్డుకుంటున్నారన్నారు. వెంటనే వారిని సస్పెండ్ చేసి పనులను కొనసాగించే విధంగా చూడాలని కలెక్టర్, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌లను కోరారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ రాజు, ఎస్సై శ్రావణ్ రంగప్రవేశం ఆందోళనను విరమింపజేశారు. సర్పంచ్‌లు దేవేందర్, చేలలక్ష్మి వినయ్, ఫత్తేమహ్మద్, రవి, ఎలుకపెల్లి శ్రీను, యాకూబ్, శ్రీనివాస్‌రెడ్డి, లాల్‌మహ్మద్ పాల్గొన్నారు.